భారతీయ రిజర్వు బ్యాంకు

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

ఆర్.బి.ఐ/2017-18/100 నవంబర్ 23, 2017

డి.జీ.బీ.ఏ/జీ.బీ.డి.నం/1387/15.01.001/2017-18.

చైర్మన్ /మేనేజింగ్ డైరెక్టర్/చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్/

ప్రత్యేక డిపాజిట్ పథకం (SDS) – 1975 ను నిర్వహించే ఏజెన్సీ బ్యాంకులు

డియర్ సర్/మేడమ్,

**ప్రత్యేక డిపాజిట్ పథకం (SDS) – 1975**

**క్యాలెండర్ సంవత్సరం 2017 కు గాను వడ్డీ చెల్లింపు**

ప్రత్యేక డిపాజిట్ పథకం (SDS) – 1975 వడ్డీ రేట్ల కు సంబందించిన గేజట్ నోటిఫికేషన్లు భారత ప్రభుత్వ వెబ్-సైట్ egazette.nic.in నందు అందుబాటులో ఉన్నందున, తగిన మార్గదర్శకత్వంకోసం వాటిని పరిశీలించవలసినదిగా మేము కోరుతున్నాము. ప్రత్యేక డిపాజిట్ పథకం (SDS) – 1975 ఖాతాదార్లకు క్యాలెండర్ సంవత్సరం 2017కు గాను వడ్డీని గేజట్ లో నిర్దేశించబడిన రేట్ల ప్రకారం చెల్లింపు అయ్యేవిధంగా చూడవలసినది.

2. 2017 క్యాలెండర్ సంవత్సరానికిగాను, SDS-1975 ఖాతాదారులకు చెల్లించవలసిన వడ్డీని ఎలక్ట్రానిక్ మోడ్ లేదా అకౌంటు పేయీ చెక్కుల ద్వారా, డిసెంబర్ 30, 2003 తేదీ నాటి మా సర్క్యులర్ CO.DT.నం.15.01.001/H-3527/2003-04 లోనివాటిలో ప్రస్తుతం అనువర్తించే ఆదేశాలకు లోబడి, ఖచ్చితంగా 2018 సంవత్సరం, జనవరి 1వ తేదీ నాడే చెల్లించాలని ఆదేశిస్తున్నాము.

3. మీ డిపాజిట్ కార్యాలయాలన్నింటికి తగిన ఆదేశాలను దయచేసి జారీ చేయవలసినది.

మీ విధేయులు

**(హర్ష వర్ధన్)**

**మేనేజర్**